NO. REGD. M. 3152 వెల 3 అణాలు ESTD 1930.

# జమీన్ రైతు

THE ZAMIN RYOT, NELLORE

సంపుటి — 24
సంచిక — 18
2—5—52
శుక్రవారం

వ్యవస్థాపక సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు. * నెల్లూరు * సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# ఆంధ్రకాంగ్రెస్‌కు తిరుగా సంజీవరెడ్డి అధ్యక్షత

## నాల్గవతేది విజయవాడలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగే సూచన

తమిళనాడు కాంగ్రెసుకు సంబంధించినంతవరకుమాత్రం మేము గతవారం సూచించినట్లు రెడ్డియార్‌గారుకాపోయినా, రాజాజీకి విశ్వాసపాత్రుడైన వ్యక్తి అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అటు భక్తవత్సలంగారు, ఇటు కుమారస్వామిరాజాగారు లేకుండా, మద్రాసులో సుబ్బరాయన్ అధ్యక్షుడుగావడం ఆశ్చర్యంకలిగించే విషయమే. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు పాతఅధ్యక్షుడు శ్రీసంజీవరెడ్డిగారే ఏకగ్రీవంగా ఎన్నికకాగలరట.

తమిళ్‌రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఈ మార్పురావడం, ఆంధ్రదేశంలో ఎలాటిమార్పు లేకపోవడానికి కారణం, ఏ నాడు నాలుగు దిక్కులనుండో కామరాజ్ అధ్యక్షుడుగా ఎన్నికవుతుండడం, ఆయన నాయకత్వంపట్ల చెక్కుమంది అసంతృప్తులు గావడం, దాని పర్యవసానంగా మొన్న ఎన్నికలలో కాంగ్రెస్ దెబ్బతినడం — ఈ అన్నిటి కారణంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు నెహ్రూ కామరాజ్‌ను విరమించుకోమని నిర్మొహమాటంగా ఆదేశించడమే తమిళ్ కాంగ్రెస్ అధ్యక్షత్వములో మార్పుకు కారణమని రాజకీయజ్ఞుల భూహ.

ఆంధ్రదేశంలో ఎన్నికలందు కాంగ్రెస్ బలమైన దెబ్బతిన్నా, ఒక్క సంవత్సరంనాడు ఎన్నికైన సంజీవరెడ్డిగారిని మార్చి మరొకరిని నిర్ణయించడం వుచితంగా వుండదని, అదీగాక కాంగ్రెస్‌లో సంజీవరెడ్డి నాయకత్వాన్ని బద్ధవిరోధులుకూడా, కాంగ్రెస్ కార్యవర్గంలోనూ, పార్లమెంటరీబోర్డులోనూ సంజీవరెడ్డిగారే సభ్యులుగా వుండబట్టీ అతనే ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షుడుగా వుండడం బాగుంటుందని ఆంధ్రనాయకులు అభిప్రాయపడ్డారట. ఇటు గోపాలరెడ్డిగారు ఆ బాధ్యతను తీసుకొనుటకు ఇష్టపడకుండడం, అటు కళావెంకట్రావు మంత్రిగారి పర్యటనలో మరెవరైనాగాని అధ్యక్షులయ్యేపక్షంలో కాంగ్రెస్ వర్గాలలో చీలికలొచ్చే అవకాశముండడం వల్లనూ, మధ్యమార్గంగా సంజీవరెడ్డిగారికి నాయకత్వం అప్పజెప్పడం మంచిదని అభిప్రాయపడినట్లు వున్నది. సంజీవరెడ్డిగారైతే మరలా వ్యవహరించగలరనే అభిప్రాయంగూడ వున్నట్లున్నది. ఆంధ్రకాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక విషయంలో మాత్రం నెహ్రూవద్దనుండి ఎలాటి ఆదేశమూ రానట్లు తెలుస్తున్నది.



కాని, ఎన్నికలలో ఆంధ్ర కాంగ్రెస్ కార్యవర్గం, ఏకాభిప్రాయంతో పనిచేయకుండా, వరుసగా పొందడంతూలంగానూ, రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికలో రంగాగారిని ఓడించడంమూలంగానూ సంజీవరెడ్డిగారి నాయకత్వంపట్ల కొన్ని వర్గాలలో ఒక విధమైన అసంతృప్తి ప్రబలివుంది.

ఆంధ్రదేశంలో కాంగ్రెస్ పరిపాలనకు కాలం చెల్లిపోవడమే కారణమని, నాయకత్వానికి సంజీవరెడ్డిగారు చాలరనే అభిప్రాయంకూడా ఏర్పడింది.

అదీగాక, ఈనాడు ఆంధ్రదేశంలో ప్రజారంగాను కమ్యూనిస్టులతో చేయికలిపినా, కృషికార్ లోక్‌పార్టీమాత్రం కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక కాంగ్రెసేతర మంత్రివర్గం ఏర్పడాలని మొదటినుండీ అభిప్రాయపడి, రాజాజీ మంత్రివర్గాన్ని సమర్థించడంగాని బలపరచి ప్రజాస్వామికశక్తుల పటుత్వాన్ని పెంచింది. మద్రాసులో ఈనాడుగాకపోయినా, రేపైనా

రెడ్డియారుకు కౌన్సిల్ అధ్యక్ష పదవి

మాజీ ప్రధాని శ్రీ కుమారస్వామిరెడ్డియార్ను కౌన్సిల్ అధ్యక్షునిగా చేయాలని కాంగ్రెస్ నాయకులు ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. కాని రెడ్డియార్ దీన్ని అంగీకరిస్తారో లేదోకాని, ఆయనకు ఎలాటి అభ్యంతరంలేని పక్షంలో ఆయన ఎన్నిక ఏకగ్రీవంగా జరుగవచ్చు.

మిశ్రమ మంత్రివర్గం ఏర్పడుతుందనే అభిప్రాయం ఒకటి లేకపోలేదు. అలాంటి సందర్భంలో కృషికార్ పార్టీ ఆమిశ్రమ మంత్రివర్గంలో చేరవచ్చు. ప్రభుత్వంలో చేరకపోయినా సహకరించుగాని పనిచేయక పోవచ్చును, ఇప్పుడు రాష్ట్రములోగూడా కృషికార్ పార్టీ సభ్యులకి వ్యక్తిగతంగానైనా ఆయుష్షు కానివ్యక్తి కాంగ్రెస్ అధ్యక్షుడైతే, తెలుగుదేశానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇప్పటి సంజీవరెడ్డిగారి నాయకత్వం దీనికెంతమాత్రం సహయోగులతో మాడ కలసివుంది.

ఈపై వివరించిన కారణాలవల్ల సంజీవరెడ్డిగారి నాయకత్వం రాష్ట్రంలో ఒక మార్పు వాతావరణాన్ని, వైకల్యాన్ని యింకెంతవరకు కలుగజేయగలదోనని అనుమానం అందరికీవుంది. కొంతకాలం చూచినతర్వాతగాని యేమి చెప్పలేము —మా రాజకీయపరిశీలకుడు.

## హెజ్మాడీ పర్యటన

# జిల్లా అంత ఎక్కువగా క్షామానికి గురికాలేదన్నట్లుగా అభిప్రాయం

మద్రాసు ప్రభుత్వక్షామ కమీషనర్ శ్రీ వి. యస్. హెజ్మాడీ 28 తేది వుదయమే ఒంగోలుచేరి, అప్పుడు గుంటూరుజిల్లా కలెక్టరుతో క్షామపరిస్థితులు చర్చించి, అక్కడినుండి బయలుదేరి, కావలి తాలూకాలోని క్షామపరిస్థితులను పరిశీలించి; 29 తేది కనిగిరి, ఉదయగిరి తాలూకాలలో సంచరించి, 30 తేది నెల్లూరు చేరిరి.

30 తేది నెల్లూరులో హెజ్మాడీ శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, రామయ్య, బెజవాడ రామిరెడ్డి, ప్రముఖులు, పత్రికావిలేఖరులు మొదలగువారితో క్షామనివారణకు తీసుకోదగిన చర్యలనుగూర్చి చర్చించిరి. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని శాఖల వున్నతాధికార్లు పాల్గొనిరి.

గంజికేంద్రాలు విరివిగా స్థాపించవలసిన ఆవశ్యకత, బావులు త్రవ్వడానికి పైన మైనర్ పార్టీలను నియమించవలసిన అవసరం, వ్యవసాయ అవసరాలకు పాతబావులు మరమ్మతుచేయుటకు ఒక్కొక్కదానికి వెయ్యిరూపాయలు మంజూరుచేయాల కోరుచున్న, గడ్డికొరవవలన రవాణా కార్యక్రమం ఏర్పాటుచేయవలసి యుంది, అక్కడివారు రాత్రులు తాలూకాలలో చాలా కాలం ఉంటున్నారు, క్షామనివారణకు పనులు

● మిగత 4వ పేజీలో

# చల్లపల్లిలో 250 మందికి శిక్షణ

కృషికార్ లోక్‌పార్టీ ఆధ్వర్యాన చల్లపల్లిలో జరుగుతున్న రాజకీయ పాఠశాలలో ఆంధ్రదేశంలోని అన్ని జిల్లాలకు సంబంధించి దాదాపు 250 మంది విద్యార్థులకుపైగా శిక్షణ పొందుతున్నారు. నెల్లూరుజిల్లానుండి కూడా ఒక డజనుమంది విద్యార్థులు పోయివున్నారు. ఆచార్య రంగా ఈ 20 రోజులూ అక్కడేవుండి వివిధవిషయాలపై వుపన్యాసము లిస్తున్నారు. ఇంతవరకైటే అన్ని వ్యాసాలుంటే చల్లపల్లి ఎంతో విజయవంతంగా జరుగుతున్నదని చెప్పకోవలసివుంది. పాఠశాల ప్రారంభింపబడుతుందని తెలియడంతోనే, ఆంధ్రజిల్లాలన్నిటినుండి తరలివచ్చిన పాల్గొన్నారు అనుమానం కలుగుతున్నది. వచ్చిన విద్యార్థులందరూ ఏ ఒకటి–రెండుజిల్లాలకో చెందివుండకుండా, అన్నిజిల్లాలకు ప్రాతినిధ్యం వుండడం విశేషం.

గత 30 తేది చల్లపల్లిలో విద్యార్థిసమ్మేళనము గౌతు లచ్చన్న గారి అధ్యక్షతన జరిగింది. శాసనసభ్యుడు ముసిరెడ్డి గారు ప్రారంభోత్సవం గావించారు. దీని ఉపన్యాస తెలుగుదేశములోని అన్ని మూలల్నుండి, కాలేజీలలో విద్యార్థి సమ్మేళనము అగ్రస్థానం వహించుకుంటుందని తెలుస్తున్నది.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ల్పీను వ్యాధులను నివారించును.

డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4. ఫోన్ నెం 85254 వ.

బ్రాంచి: 7, పారంగపాణి కోవిలతూర్పువీధి — కుంభకోణము.

అన్ని మందులషాపులలోను దొరుకును

నా ఆంధ్రయాత్ర

బైరవరసు హనుమంతరావు

# అలనాపాలనాలేని నెల్లూరుమునిసిపాలిటీ!

# రాజమండ్రి రోత, విజయవాడ సాంబమూర్తి విధివంత!

**రచయిత పరిచయం**

బైరవరసు హనుమంతరావుగారు నెల్లూరుజిల్లావాసి. గత ముప్ఫయి సంవత్సరాలుగా జర్నలిస్టు ప్రసిద్ధ ఆంగ్ల దినపత్రిక టైమ్సు ఆఫ్ ఇండియా విలేకర్లుగా బొంబయిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టు. అందువలు, ఆంధ్రప్రముఖులపట్ల అత్యంతాదరాభిమానాలు కన్పరచే రాష్ట్రేతరాంధ్ర పెద్దలలో ఒకరు. అమధ్య ప్రెస్‌ట్రస్టు ఆఫ్ ఇండియా ప్రత్యేక విలేకరిగా ఎన్నికల పదాపిడిలో దేశమంతటా పర్యటించారు.

—సంపాదకుడు, జమీన్ రైతు.

ఆఖసంవత్సరాల అనంతరం ఇటీవలనే నేను మన ఆంధ్రజిల్లాలను, ముఖ్యముగ స్వమండల మగు నెల్లూరును, మాడటం తటస్థించింది. ప్రతి నగరంలోను, పట్టణంలోను జనసంఖ్య హెచ్చు యినది కొత్త ఇండ్ల సంఖ్యయూ హెచ్చినది.

విద్యార్ధుల సంఖ్య, విద్యాలయములసంఖ్య హెచ్చైనవి. అలాగే ఆస్పత్రులసంఖ్యయూ హెచ్చినవి. కాని నేను చూచిన నగరాలు, పట్టణాలు ఇంచుమించు అన్నియుకూడ నగరపాలక సంఘముల ఔదాసీన్యమువల్ల, ప్రజలలో కొందరి మూర్ఖతవల్ల ఎక్కువ శోభాయుతములుగ కన్పించలేదు.

ప్రయాణీకులకు, వసతిలేని పేదజనమునకు కావలసిన అవసరములను మునిసిపాలిటీలు సేవా సంఘములు గమనించలేదు. రస్తాలలో, చిన్న చిన్న వీధులలో "పబ్లిక్" పాకీదొడ్లులేవు; స్నానగదులులేవు. అందుచేత చిన్న చిన్న సందులేగాక పెద్ద పెద్ద వీధులుకూడ పగలు, సాయంకాలము రాత్రి పాకీదొడ్లుగ వాడబడు మన్నవి. వీధులలో మురికినీరు పారుచుండును, వీధిలో నడవటానికి వీలుండదు. దుర్వాసన అధికము. అభిమానముగల స్త్రీలు వీధులలో అటునిటు చూడకుండ ముక్కుమూసికొని నడువవలసియుండును.

నేను ఇటీవలచూచిన ఆంధ్రనగరములలో కొంతవరకు శుభ్రముగ నుండినవి కాకినాడ, నెల్లూరు. ఎక్కువ అసహ్యముగ కన్పించిన వాటిలో మొదటిది రాజమహేంద్రవరం. తరు వాత గుంటూరు. విద్యకు, కళకు అన్వయ ముండదా?

మునిసిపాలిటీలలో అధికారమునకై కక్షలు ఎక్కువ ఏర్పడుటను ఉద్దేశ్యముతో మద్రాసు రాష్ట్ర మొదటి కాంగ్రెసు ప్రభుత్వమువారు అధ్యక్షుని కధికారము తగ్గించి కమీషనరును నియమించినారు. ఈ ఏర్పాటువల్ల కొంతవరకు లాభమేకల్గినది. కాని అనుకొనినంత కలుగలేదు.

మానవుని అవసరములకు పాకీదొడ్లు, స్నానగదులు, విశ్రాంతికాలలను గ్రహింపక జన సంఖ్యకు తగినట్లు కట్టించక, విద్యాలయములను, ఆస్పత్రులను కట్టిస్తే ఏమిలాభము?

నేను రాజమహేంద్రవరములో, గోదావరి స్నానఘట్టములను గతించుచుండిన దుర్గంధ పద్దతులను మాడటమే చాలు గదా. నా బాల్యమందే గాకినాడ నడచిన. "నరకము" అను పేరును వలెమాట లేదనకేగాని గోదావరి స్నానఘట్టములందే చూచితిగాని, ఆ పవిత్ర మగు ఆ "నరకము" అను పేరును చాలనట్టి వ్యాఖ్యానించలేదు అనిపించింది.

విజయవాడ గడచిన పదిసంవత్సరాలలోను చాలకొత్తమారినది. శోభాయుతంగా వుంటుంది. కాని చీకటిపడినతరువాత కొంత నరకంగమారే టట్లు కన్పించింది.

సాంబమూర్తిగారి పేరట ఒకవీధి. కాని, చీకటిపడినపిమ్మట కని, దివని నడువలేనిది మురికిగనుండును.

గుంటూరునగరానికి నేను వెళ్లేటప్పటికి అది వసతి తక్కువ అని అనుకొనుచుండినారు. నేను చూచిన ఆంధ్ర పట్టణాలలో ఎక్కడలేనంత గుంటూరుజనం రాజకీయములకు మంచిపట్టే దయుం డేను. స్తుతి కన్పించదు. కాని అక్కడనూడ విస్తృతములైన, విహారయోగ్యములైన ప్రదేశము లుండును. ఈ విషయమై గుంటూరు ప్రసిద్ధి చెందినట్లు అందరకు తెలియును.

నెల్లూరులో ఇరుకుదీధులు, విహారయోగ్య ములు కాని, కాలిపడేనున్న ఇండ్లు కొన్ని గలవు. ఈ విషయమై ఎవరు శ్రద్ధవహించినట్లులేదు. మునిసిపల్ పన్ను విధింపు, వసూల్ప చిత్రంగా వుంటుంది. నెల్లూరులోని నా హోటలువారు పన్నును కట్టదానికి మునిసిపల్ ఆఫీసుకు స్వయంగా వెళ్లితే "ఇప్పుడేమి తొందర" అని, "మేము దేమాండునోటీసును పంపుతాము" అని "బిల్ కలెక్టరు ప్రస్తుతం యిక్కడ లేదు" అని ఎవరికెవ్వరివ్వినట్లు వారు జవాలు చెప్పినారు.

వాగ్ఫ్రష్టి అభ్యాసమును, గడచిన మున్ను

● కొరకు 6-వ పేజీలో

ఇష్టాగోష్ఠి

'కోలనార్'

# వైనంవాకులేని కమ్యూనిస్టుల రకరకాల రంగుఫిరాయింపులు

'DO AS I BID, BUT NOT AS I DID' అని ఆంగ్లంలో ఒక నానుడివుంది.

'నేను చెప్పినట్లు చెయ్యి, కాని నేను చేసి నట్లు చెయ్యకు' అని దీని అర్థం. కమ్యూనిస్టుల ప్రజాస్వామిక సూత్రాలు, సాంప్రదాయాలు అన్నీ యీవిధంగానే వుంటాయి.

మాస్కోలో - ( రష్యాదేశంలో ) ఆదర్శ ప్రజాస్వామిక పీఠం యేర్పడిందని కమ్యూని స్టులు బాగంటుమోగించి, చాటాలూరుతారు. మరి అందరు అర్థంచేసే ఆదర్శప్రజాస్వామిక మే గదా- అక్కడ అమలులో వున్న రాజకీయవ్యవ స్థనే యితరదేశాలలో నెలకొల్పితామంటే 'మీరంతా ఫాసిస్టులంటారేం? ప్రజాస్వామి కం భూసి దేయులదుతున్నదంటారేం?

న్యాయమెక్కడ? ధర్మమెక్కడ? నీతియెక్కడ? నిజమెక్కడ?

కమ్యూనిస్టుల పెత్తనంలో వున్న రష్యా కొకనీతి, ఇతరదేశాల కింకొకనీతినా?

అదేవిధంగా చైనాకొకటీను, ఇండియాకింకో టీనా?

ప్రజాస్వామికంయొక్క స్వభావం మను ష్యులనుబట్టి, రకరకాలుగ మారుతుందన్న మాట! ఈ విధంగా వైనంవాకులేని రకరకాల రంగుఫిరాయింపుల కమ్యూనిస్టు ప్రజాస్వామి కంలో నీతి, న్యాయములు, ధర్మాధర్మములు కూడ అనుకూలార్థ మారుతుంటాయే గాని, ఏది ధర్మము, ఏదినీతి అయింది యొవ్వరూ విశదం గా చెప్పలేరేమో? కమ్యూనిస్టు నీతి, న్యాయం ధర్మా లకుకూడ స్థిరత్వం లేదన్న మాట!

* * *

స్టాలిన్ దేశంలో ధర్మమునవిరుయిమన్న నూత నార్థమే, నిపాత్రికత్తి అధర్మమౌతుంది. మానిటరింగ్ చేయుటలో పునీతమైన 'నీతి'యే ఇక్కడ నిపాత్రికేదలలో 'అన్నీతి' అవు తుంది కమ్యూనిస్టులకు ఇంతకూ ఆ నీతిమారి నట్లో, కమ్యూనిస్టుల 'నీతి' మారినట్లో పాఠకులే నిర్ణయించుకోవచ్చు- కేరేవాఖ్యానంతో నిమి త్తములేకుండా!

* * *

"న్యాయశాస్త్రం అన్నది ఒకవర్గం ఇంకో వర్గాన్ని అణచివేయుటానికి గాను వుపయోగించ బడే ఆయుధం" అని చైనా ప్రభుత్వంయొక్క ప్రకటన 1950 జూలై 23 తేదీన న్యాయ నిర్వాహణలో న్యాయమూర్తులు యెలా నడుచు కోవలసింది మాదిస్తూ - అదేదిమ్మనన్న మాట- ఒకఅర్థి నెమ్మ కారీచేసింది. అందు న్యాయ శాస్త్రమునుగురించిన పై వ్యాఖ్యానం ఒకటి అంటే, న్యాయవిద్యావాదులైనవారు ప్రభుత్వ పరిపాలనలోవున్న కమ్యూనిస్టువర్గంచేత సా గించే వర్గవిధ్వంసనా కాండకు సాధనములు గా వినియోగపడాలని హెచ్చరిక చేసిందన్న మాట! ఇక ప్రభుత్వేతర వర్గాలకు, ప్రతినిధులకు ఆ దేశంలో నిలువనీడ వుంటు దని బుద్ధిమంతులైన వాడెవడైనా గుండెనిబ్బరంతోనుకొని చెప్ప గలడా? ఒక వేళ యింకా మన కుమరప్పలాంటి దొడ్డప్పలెవరైనావుంటే తదనంతరం జరిగిన సంహారం లైనా-మానవత్వపు లేని ఏదోకాసైనా వుంటే-వారికి జ్ఞానోదయం కలిగించివుండవలె లేకుంటే, వారికి కమ్యూనిస్టు పనిశర్మవ్యాధి అంటుకున్నట్లు అనుకోవచ్చు

* * *

న్యాయమూర్తులకు జారీచేసిన ఆర్డినెన్సు అనంతరం ఆరుమాసాలకు ప్రభుత్వవ్యతిరేక చర్యలంటూ ఒక నేరాలపట్టికను తయారుచేసి అవన్నీ ఉరిశిక్షా పాత్రములని నిర్ణయించింది చైనా ప్రభుత్వం. అందులో ప్రభుత్వంపై తిరుగు బాటు చేయుటం, విదేశీ సామ్రాజ్యవాద

● కొరకు 6-వ పేజీలో


పెండ్లిండ్లకి

అంతా క్రొత్త సరుకులు

★ ★ ★

బెనారసు — బెంగుళూరు — కొళ్లయిగాల్

బెంగాలు — మైసూరు — పెద్దాపురం

సిల్కులు

కోయంబత్తూరు — వరయూరు — వెంకటగిరి

ఉప్పాడ — అలగానిపాడు — మైపాడు

చేనేత

యింకా మిగత మంచి విలువగల గుడ్డలు — అందుబాటు ధరలలో

గుడ్డలు — ఆస్తరకాలు — అంతా కొత్త సరుకు దిగింది.

~~ధరలు అమిత తక్కువ~~

లక్ష్మీ స్టోర్సు

చిన్నబజారు — నెల్లూరు

# నెల్లూరు బుల్లెటిన్

─── విమర్శకుడు ───

## పత్రికారచయితలతో గోపాలరెడ్డిగారి ఇష్టాగోష్ఠి

నెల 25 తేది గోపాలరెడ్డిగారు నెల్లూరు వచ్చి, 26 తేది బొబ్బిలిలోని మిత్రులందరిని స్వయంగాపోయి సందర్శించారు.

28 తేది 'మదరాసుమహల్'లో నెల్లూరు పత్రికాసంపాదకులు, విలేకరులతో ఒక ఇష్టాగోష్ఠి సమావేశం జరిపి, వారికి టీపార్టీ ఇచ్చారు. గోపాలరెడ్డిగారితో పాటు వచ్చిన ఏ. సి. ఎగ్జిక్యూటివ్ ఉద్యోగి పరిశీలనార్థం గారలుకూడా ఆ ఇష్టాగోష్ఠిలో పాల్గొనిరి. నెల అయిదు సంవత్సరాలుగా నెల్లూరుతో తోల్పొయిన సన్నిహిత సంబంధాన్ని పునరుద్ధరించుకునే ఉద్దేశంతోనూ, జిల్లాపరిస్థితులను వివిధ దృక్పథాలనుండి తెలుసుకొనేందుకు గోపాలరెడ్డిగారు ఈ సమావేశం ఏర్పాటుచేసి వుంటారు. జిల్లా క్షామపరిస్థితి, తీసుకోవలసిన చర్యలు, వగైరా అనేకవిషయాలు ఇష్టాగోష్ఠిగా చర్చించబడ్డాయి.

• • •

## కాంగ్రెసు పునర్నిర్మాణం

జిల్లాలో కాంగ్రెస్ పునర్నిర్మాణ ప్రసక్తి ఎవ్వరూ పట్టించుకోవడంలేదు. జరిగినదేదో జరిగిపోయింది. అందరి ధ్యేయమున్న విభేదాలు విస్మరించి, కాంగ్రెస్ పునరుజ్జీవనకు పూనుకో వలసివుంది. కమ్యూనిస్టులలోగూడా విభేదాలు లేకపోలేదు. కాని అవి పార్టీలోనే సమసిపోయి, అందరూ పార్టీ కార్యక్రమ నిర్వహణకు ఏకోన్ముఖంగా పనిచేయుదం మనం చూస్తున్నాము. అలాటి క్రియాశీలక కార్యదీక్ష నేడు కాంగ్రెసుకు అవసరమైవుంది.

జిల్లాలోని అందరు కాంగ్రెసువాదులను ఏక త్రాటిపై నడపగలశక్తి నేడు ఈనాడు ఒక్క గోపాలరెడ్డిగారికే మాత్రంవుంది. ఇకె జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగావుండి, ముఖ్యమైన కార్యదర్శులనుతీసుకొని, అన్ని వర్గాలను కార్యవర్గంలోచేర్చి పనిచేస్తే అందరూ కలిసివచ్చి, జిల్లాలో కాంగ్రెసు బలవత్తరసంస్థగా పని చేయుటకు వీలుంటుంది. గోపాలరెడ్డిగారుగాక, ఇతరులు అధ్యక్షులైతే మునుపటి విభేదాలతో ఒకరితో ఒకరు సహకరించుకుండాపోయే పరిస్థితులుంటవేమో! శ్రీగాక ఏ. సి. కోదండరామిరెడ్డిగారలిరువురూ తమతమ వర్గంలున్నారుకూడా అందువల్ల గోపాలరెడ్డిగారు ఈ బాధ్యతను స్వీకరించి, కాంగ్రెసులోని అన్ని వర్గాలను సమన్వయపరచి, ఏకోన్ముఖంగా కార్యాచరణను నడపడం అవసరమని మా విజ్ఞప్తి.

కాంగ్రెసులో పాత యోధులే నిలబడుతున్నారుగాని, యువకులైన క్రొత్తవారిని చేర్చుకోవడం లేకుండా పోతున్నది. ఏ 20, 30 సంవత్సరాలనాడో కాంగ్రెసులోచేరిన పెద్దలు తమస్థానాన్ని విడిచిపెట్టనందువల్ల ఈనాడు కార్యక్రమానికి సిద్ధపడలేకుండావున్నారు. అందువల్లనే కాంగ్రెసు చటులతరంగా పనిచేయలేకపోతున్నది. కావున ఒక రాజకీయపాఠశాల ప్రారంభించి, విద్యార్థులను చేర్చి, తగిన శిక్షణనిచ్చి, కాంగ్రెసులో క్రొత్త సేవకులను ప్రవేశపెట్టవలసివుంది. ఈనాడు కృషీకార్ లోక్ పార్టీ వల్ల పల్లెలలో రాజకీయపాఠశాల ప్రారంభించి అన్నిజిల్లాలవారు రాదారు 300 మంది శిక్షణపొందుతున్నారు. ఇందులో నెల్లూరు యువకులు 12 మంది వున్నారు. నిరతేయం కరూరాహాం వర్గాన్వయాల యువకులకు కారణవుండదానికేదు. కాని వారికి అవకాశం కలగచేసి, వారిని కలుపుకొని పనిచేయుందుకు కొంత జాగ్రత వహించవలసిలేదు. కాంగ్రెసులో మొదటినుండివున్నలోపం ఇదే.

అందువల్ల శ్రీ గోపాలరెడ్డిగారు జిల్లాలోని కాంగ్రెసు సేవకులందరిని సమావేశపరచి, అన్ని విషయాలు సమగ్రంగా చర్చించి, కమిటీని పునర్నిర్మాణంగావించి, నూతనోత్సాహంతో, నూతన వాతావరణంలో రంగంలోదిగి పనిచేసే మార్గం ఆలోచించవలసిందిగా కోరుచున్నాము.

## నెల్లూరుమోటారు కార్మికులసమ్మె

(1-వ పేజీ తరువాత)

కేవలం అన్యాయం. పరిశీలనచర్యగా కార్మికులపై యజమాని కక్షపూనితే దాన్ని మధ్యవర్తుల తీర్పుకు వదలటం ధర్మంగావుంటుంది. దానిని పరిశీలించడానికైనా అంగీకరించలేదు. మా రెండు కోర్కెలను చూచేవారుకూడా ఈ నాటికి మా వర్కర్లలో ఒక్కరుకూడా పాటించదం లేదు. కేవలం కాడీ ప్రభుత్వాలవారికే ఉన్న పుద్యోగాలలో స్థానం ఆనే అభిప్రాయం ప్రజలలో ఏర్పడివుంది. దానిని ఏమాత్రం మా సంఘం మదలించడం గాని, ఆయుధాలలో పెట్టడంగాని చేయలేకున్నది. అలాంటి పరిస్థితిలో, నిజంగా తప్పుచేసిన ఒక నౌకరుపై చర్యతీసుకుంటే మా సంఘం ఆ చర్యను నిరోధిస్తుంది గాని, ఆ నౌకరు తప్పును గర్హించే స్థితిలో లేముగదా! అందువల్ల అలాటి వారాలను ఒక మధ్యవర్తి సంఘానికి అప్పచెప్పవలసిందిగా కోరండి - వారికంటుంది.

ఈ మూడు రోజుల సమ్మెవల్ల యీరంగా పొందవలసిన ప్రజలు బాధపడుతున్నారు. ప్రజల విశ్వాసపాత్రమైన ఇలాంటివాటిలో సమ్మె రావడమే అన్యాయం. యజమాని, కార్మికులమధ్య వివాదం వచ్చినప్పుడు, వెంటనే సమ్మె జరుగకుండా, పెద్దమనుష్యులద్వారా రాజీమార్గాలు సాగించి కోర్కెలు తీర్చుకోవడం ధర్మం. తీవ్రమైన ప్రభుత్వ ట్రిబ్యునల్‌ల ద్వారా పరిష్కరించుకోవడం ఉత్తమం. అందువల్ల మోటారు కార్మికులు వెంటనే సమ్మెమాని, మధ్యవర్తిత్వానికి ప్రయత్నించడం అవసరమని మా సూచన. అప్పుడు వారికి పూర్తి మద్దతు, బలం కార్మికులకుంటుంది. ప్రభుత్వంపై ఎంత ఒత్తిడైనా తెచ్చుటకు అవకాశముంటుంది. బస్సులున్నందువల్ల నష్టాలు తీరకుండా, వెంటనే సమ్మె చాలించవలసిన విజ్ఞప్తి చేస్తున్నాము.

కలెక్టరు, డి. యస్. పి. వ్రభృతులు జిల్లాలోని పెద్దలు ఈ వివాదపరిష్కారానికి మధ్యవర్తిత్వం నెరపవలసిందిగాకూడా కోరుచున్నాము.

---

## ప్రకటన

కోవూరు పంచాయతీబోర్డు రెసిడెన్సు యొక్క క్రింద వ్రాసిన ఆహారపదార్థములను సప్లయి నిమిత్తము టెండర్లను 10-5-52 తేది లోగా దాఖలు చేసుకొనవలసినది. వివరములకు పంచాయతీబోర్డు ఆఫీసులో తెలుసుకొనవలసినది.

(1) పులగము (2) గాజుగపిండి (3) సన్న (4) ఉప్మా (5) యెండుగడ్డి.

—జి. సీతారామయ్య,
ఎగ్జిక్యూటివుఆఫీసరు.

---


హిమాలయ పర్వతశ్రేణిలో దేవతల నందనవన మనంబడు

# కాశ్మీరదేశమును సందర్శింపుడు

## 45 క్షేత్రములు - [స్పెషల్ కేరేజీ] - 58 రోజులు

## 29-5-52 తేదిన రాజమండ్రినుంచి బయలుదేరును

| | | |
|---|---|---|
| 3-వ క్లాసు టిక్కట్టు భోజనముతో కాశ్మీరుచేర్చి | — | రూ 525 లు |
| 3-వ క్లాసు టిక్కట్టు భోజనముతో బదరీనారాయణచేర్చి | — | రూ 550 లు |
| 3-వ క్లాసు టిక్కట్టు భోజనముతో కాశ్మీరుగాని - బదరీగాని, లేకుండగ - ఉత్తరదేశయాత్రకు మాత్రం | — | రూ 325 లు |

బయలుదేరుకాలము అతి సమీపముతో నున్నందున 15 తేది లోపున టిక్కట్టు 1-కి రు 100/- లు అడ్వాన్సుకట్టి సీటు రిజర్వుచేసుకొనుడు.

──── పూర్తివివరములకు ────

ఆర్గనైజరు:- కె. యల్. యన్. శాస్త్రి,
జయలక్ష్మి యాత్రా స్పెషల్ - నల్లమందుసందు – రాజమండ్రి

లఘువిమర్శలు ★ ★ ★

# కర్రలేకుండానే కమ్యూనిస్టుల కాళ్లు విరగగొట్టిన రాజాజీ!

“ఇప్పుడు జరిగినా సమయం వచ్చింది. చెన్న రాష్ట్రంలోని ప్రతిపక్ష కాంగ్రెస్ ఆఫీసరు (యు. డి. ఎఫ్.) పన్ని చేయటానికి గాని, రాజీనామా చెయ్యటానికి గాని సంసిద్ధంగా వాలి” అంటుంది కమ్యూనిస్టు పార్టీ!

మా ప్రజాశక్తి 6-2-52

మాటమాట్లాడితే పన్ను, సహాయనిరాకరణ అంటారు గాని, భిన్న సమస్యలేమిటి? వాటిని పరిష్కరించటం యెట్లాగ? అని గాని విభిన్న సమస్యలను సమన్వయించి పరిష్కరించే విషయాలలో ముందు చెప్పలేక, విజ్ఞతా విజ్ఞతలతో గాని వారికి నిమిత్తం లేదు! ఒక్కమండి రాళ్లు వేయటం నేర్చినవారి సమాజస్వభావమేమయిది. బహుశ, బాధ్యతలతో నిమిత్తమేమి?

యు. డి. ఫీల జీవనం నిర్విష్టంగావున్న మాటను కాదనేదెవరు? వారి ఆర్థిక స్తోమతు పెరగాలసిందే! వారి జీవితం సుఖమయం కావాలసిందే! కాని సౌభాగ్యాలు కేవలం ఒక్క యు. డి. ఎఫ్. లకే గుత్త గాదు. సమాజంలో, గాలి పీల్చే ప్రతిజీవికి సుఖసౌభాగ్యాలు ప్రభుత్వం చేకూర్చాలి. నిజానికి యు. డి. ఎఫ్. లకన్నా యెన్నో విధాల ఇబ్బందికులవలసి, అర్థాకలితో నుధ విస్తున్నవారు యెందరులేరు? గ్రామాలలో, బస్తీలలోనున్నవారే అసంఖ్యాకులు, అధిక సంఖ్యాకులూగూడ!

అయినప్పటికిన్నీ సంఘంలో యు. డి. ఎఫ్. లకుగల నిర్దిష్టస్థానాన్ని గుర్తించామన్న దానికి సూచనగా రాజాజీ మంత్రివర్గం రెప్పపాటులో దగ్గ మేళ్ళు రెండుచేసింది. (1) యు. డి. ఫీల పిల్లలకు మూడవఫారంవరకు ఉచిత విద్యాసౌకర్యం! (2) వారికి వారికుటుంబీకులకు ఉచిత వైద్యసహాయం. సంఘంలో అసంఖ్యాకులయిన పల్లెల అష్టకష్టాలు అనుభవిస్తున్నా యు. డి. ఎఫ్. లకు ఈవిధంగా జీవితంలో ముఖ్యమైన విద్యా, వైద్యసౌకర్యాలు ఉచితంగా కల్పించినందుకు సంతోషమునైనా వెలిబుచ్చకపోగా, ఇంకా అసంతృప్తినే రేకెత్తించాలని చూస్తున్నారు కమ్యూనిస్టులు! యు. డి. ఎఫ్. లు నిజ పరిస్థితులను వాస్తవిక దృక్కోణంతో పరిశీలించి కమ్యూనిస్టులు చూపే అడియాసలకు లొంగక, సమాజంపట్ల కర్తవ్యాన్ని గూడ నిర్వహింతురుగాక!

* * *

సంవత్సరానికి నాల్గుమార్లు బట్టల ధరలు మారుస్తుంటుంది ప్రభుత్వం! దీనివల్ల రేటులు బజారులో యే ధర యెప్పటినుండివుంటుందో తెలియక బట్టలు కొనుక్కొనేవారు ఫలితం మాత్రం కొనుగోలుదారులకు చెందటంలేదు. ఆమధ్య కేంద్రం గుడ్డలకు రూపాయికి పావలా తగ్గించారు. ఆ తగ్గింపు ప్రభావం మార్కెట్లో కన్పించనే కన్పించలేదు. జనరల్ గా యేర్పడిన ధరల పతనం కొంతగా కన్పించింది గాని సీలింగుధరలు తగ్గించినట్లు అనిపించలేదు. కారణం-తగ్గింపు ధర గుడ్డమీద ముద్రితం గాక పోవటం ఒకటి!

ఇదిలావుండగా నిన్న టినుండి మధ్యరకం, ముతకరకం గుడ్డలకు రూపాయికి 0-0-9 దగ్గర నుండి 0-4-0లు వరకు తగ్గించారట. ఈతగ్గింపు ఒక పెరిగేట! వ్యాపారంలో నీతి, నిజాయితీ అంటే యిలాంటి క్షణక్షణమార్పులు ఫలించవు కాయి గాని, అధికేవంత కాలం అవన్నీ వృథా మాన్పులే అవుతాయి యీదినాలలో అయినట్లే. ఈ ధరలతగ్గింపు మిల్లులవారికి నష్టదాయకమని ఆందోళనచేసినఫలితంగా, విచారణ జరుపుతారట! అందుకనే తాత్కాలికంగా ఒక్క నెలకే యీతగ్గింపట! కమిటీ లెటంగం, మిల్లుదారుల తంత్రాంగం, దళ్ళాళుల్యాపారం యేమివిచారణ జరగాలి? పర్తి నిలువ తగ్గనమేరకైనా గుడ్డ ధర తగ్గాలనే సామాన్యప్రజానీకాన్ని స్థిరీకరించటానికైనా యీతరంగంఅంతా యెందుకో! దీనికివ్వాదియ్యా యికే లెక్ కేపిటలం అంటే!

* * *

‘కొట్టాలవద్దు, తిట్టావద్దు కొరకలేదుకట’ అన్నట్లు, తిప్పానియ్యా కర్రలేకుండానే కమ్యూనిస్టుల కాలు విరుగగొడుతున్నాడు. రాజాజీ

కమ్యూనిస్టులకే రెచ్చగొట్టలనుకొన్న పాలేపనివారికి, ఏ సమ్మెతోనూ పనిలేకుండా కనీస జీవం రూ 45 లుగా నిర్ణయించాడు. యు. డి. ఎఫ్. లకు రాశ్వత మేళ్ళు రెండు సమకూర్చాడు! ఇంక యిలా యెన్ని చేయనున్నాడో!

ఈమధ్య స్వామి సీతారాం అనే శిఖండిని అడ్డంపెట్టుకొని ఆంధ్రరాష్ట్రోద్యమంపేర పార్టీకి లభించుదనకు చూచుకుందామను కుంటే, ఆ ఉద్యమాన్ని నిర్వీర్యంచేసేశాడు! అందరికన్నా ముందుగా తనే బయటకువచ్చి “ఆంధ్రరాష్ట్ర నిర్మాణంలో ఆలస్యం అవ్యవసరం” అనేశాడు! పాపం! కమ్యూనిస్టులకు యింక కాలేమీద నిలబడటానికి? ఇక గొత్త సందులు వెతుక్కోవాలసొచ్చేట్లుంది!

కమ్యూనిస్టులు ఆంధ్రరాష్ట్రం, రాష్ట్రం అంటున్నారే! వారికోరే రాష్ట్రం యేమిటి? మద్రాసులేని ఆంధ్రరాష్ట్రమేగా? ఇందుకేనా 40 ఏండ్లుగా ఆంధ్రులు తపస్సుచేసింది? ఆ అనుకులమారి అదిటిరాష్ట్రమైతే, యింతకాలం తేనకే యే నాడో వచ్చేదేగదా? దానికి యీ ఆర్భాటం తేనికి? మద్రాసుతోకూడిన సర్వాంగ సుందరమైన రాష్ట్రమే నిజమైన ఆంధ్రరాష్ట్రం! అదే మనం ఆశించాలి; అనుభవించాలి. అంతే గాని అరవలకు మద్రాసు దత్తంచేసి, కన్నడులకు బళ్లారితాలూకాలు బలియిచ్చి, ఓఢ్రులకు గంజాం-కోరాపుట్టులు కోల్పోయి...ఇంకా యెవ్వరూ యేమీ కోరకలేదు గాని, కోరినవారికి కోరినట్లు యివ్వగా మిగిలే రాష్ట్రం తేనికయ్యా! కొల్లగొట్టిన కొంపలో వుండేదే మొంటుంది? పాతచెప్పులు, మంచపుకుక్కలు తప్ప! అదా మనం కోరే రాష్ట్రం? ఛీ! చాలు-బాబు చాలు!

---


## జమీన్దారీ రద్దుచట్టం

(శిస్తుతగ్గింపు చట్టంతో సహా)

అడ్వకేటు శ్రీ ఆర్. వెంకటసుబ్బారావుగారి వ్యాఖ్యానసహితము వెల 1-0-0

ప్రతులకు: జమీన్ రైతుకు వ్రాయండి.


New



Low

PRAMUKH Model A-154 : 5-valve bandspread superhet for AC mains.
Old price : Rs. 545/-.
Revised Price : Rs. 495/-


Prices



Model A-146 : 5-valve bandspread superhet for AC mains.
Old price : Rs. 480/-.
Revised Price : Rs. 435/-

mean

even



Model A-15 'KUMAR': 5 valve superhet for AC mains with 7" *elliptical* loudspeaker.
Old price : Rs. 375/-.
Revised Price : Rs. 295/-

bigger

sales



for You!

Model B-132 : 4-valve superhet for dry battery operation.
Old price : Rs. 378/-.
Revised Price : Rs. 355/-

These 'Monsoonized' National Ekco radios are now sold at lower prices than ever before. More and more people will be asking you for National Ekco most reliable radios.

'MONSOONIZED' CONSTRUCTION: Components of National - Ekco radios are weather-proofed sixteen times more thoroughly than normal, to withstand wet-weather and other climatic troubles.

*National* EKCO

Distributors:

SAI NATHAN & CO.,

Specialists for Radio Service

PHONE No. 78. :: NELLORE.


Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Thipparajuvari St., Nellore.